GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : శనివారం- డిసెంబర్ 09-2023 పేజీలు : 3

తేది: 08/12/2023

మహిళలకు ఉచిత ప్రయాణం నోటిస్ బోర్డ్

తెలంగాణ ప్రభుత్వం మరియు VC & MD TSRTC గారి ఆదేశాల ప్రకారం తేది 09/12/2023 నుండి మధ్యాహ్నం 14:30 గం॥ నుండి అన్ని EXPRESS మరియు పల్లెవెలుగు బస్సులలో మహిళ ప్రయాణికులకు మరియు పిల్లలు అందరికి తెలంగాణ రాష్ట్ర మంతటా ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచిత ప్రయాణం అనుమతించబడును మరియు 09/12/2023 నుండి తదుపరి ఆదేశాల వరకు ID CARD లేక పోయినా అనుమతించవలేను తర్వాత నుండి ఏదైనా తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ID CARD ఆధారంగా ప్రయాణానికి అనుమతించవలెను. ప్రయాణ సమయంలో ప్రయాణికులతో ఎటువంటి గొడవలు పడరాదు. ప్రతి స్టేజిలో ప్రయాణికులకు ఎక్కించుకొకవలెను STAR నందు ప్రతి ట్రిప్పులో ఎంత మంది మహిళ ప్రయాణికులు ఎక్కిసరో SR నందు Women / Ladies ప్రయాణి - కుల వివరాలు నమోదు చేయాలి

SL No	Service	Conductor Name	Staff no:	Sign	Driver Name	Staff no:	Sign
01	BMR1	P.Gangaram	851875		Adam Khan	851964	

ఇట్లు
మంచిర్యాల డిపో మేనేజర్

ప్రజాభవన్ వద్ద క్యూ కట్టిన జనం

- అర్జీలు స్వీకరించిన సీఎం రేవంత్ రెడ్డి
- సమస్యలను పరిష్కారించాలని అధికారులకు ఆదేశాలు

టీ మీడియా, డిసెంబర్ 8,హైదరాబాద్:

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాదర్బార్‌ను ప్రారంభించారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని జ్యోతిబాఫూలే ప్రజాభవన్ వద్దకు వచ్చిన ప్రజల నుంచి అర్జీలను ఆయన స్వీకరించారు. క్యూలైన్లలో ఉన్న ప్రజల నుంచి వినతిపత్రాలను సీఎం స్వీకరించి పరిశీలించారు. వారి సమస్యలను రేవంత్ అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం నుంచి ప్రజాదర్బార్‌ను ప్రారంభించనున్నట్లు గురువారం తన ప్రమాణస్వీకారం అనంతరం సీఎం రేవంత్ ప్రకటించారు. దీంతో నేడు పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడికి చేరుకున్నారు. ప్రజాభవన్ వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లో ప్రజల అర్జీల వివరాలను అధికారులు నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత క్యూలైన్లలో వారిని లోపలికి పంపారు. మధ్యాహ్నం 12 గంటలకు సీఎం సెక్రటేరియట్?కు చేరుకున్నారు. విద్యుత్‌శాఖపై అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు

అర్ధరాత్రి కాలు జారిపడ్డ కేసీఆర్..

- ఫామ్‌హౌస్ నుంచి యశోదాకు తరలింపు
- ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న సీఎం రేవంత్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 8, హైదరాబాద్ :

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ యశోద ఆసుపత్రిలో చేరారు. ఆయన ఇంట్లో కాలు జారి పడటంతో గాయమైనట్లు సమాచారం. కేసీఆర్ తుంటి ఎముక విరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అర్ధరాత్రి కాలికి పంచె తగలడంతో, కేసీఆర్ కాలు జారి పడినట్లు తెలుస్తోంది. కేసీఆర్ అస్వస్థతకు గురైన విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులంతా హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్నారు. కేటీఆర్ కుటుంబంతోపాటు హరీష్‌రావు కూడా రాత్రే యశోదాకి వెళ్లారు. తెల్లవారుజాము వరకూ అక్కడే ఉన్నారు. వైద్యులతో మాట్లాడిన తర్వాత.. కాసేపట్లో చేయబోయే వైద్య పరీక్షలపై డాక్టర్లు క్లారిటీ ఇచ్చాక ఇంటికి వెళ్లారు. కేసీఆర్‌కి యశోదా ఆస్పత్రిలోని 9వ ఫ్లోర్‌లో చికిత్స కొనసాగుతోంది. వైద్యులు టెస్ట్‌లు చేసిన తర్వాత హెల్త్ బులెటిన్ ఇస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉంది.కేసీఆర్ ఆరోగ్యంపై సీఎం ఆరా.. రేవంత్ రెడ్డి ఆదేశాలతో యశోద హాస్పిటల్‌కు ఆరోగ్యశాఖ కార్యదర్శి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్యంపై సీఎం కార్యాలయం ఆరా తీసింది. కేసీఆర్ యశోదా ఆస్పత్రిలో ఉన్న నేపథ్యంలో అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రభుత్వం తరపున ఐఏఎస్ రిజ్వీను యశోదాకు పంపి ఆరోగ్య పరిస్థితి అడిగి

మిగతా 3 లో

అందరికీ అండగా ఉంటా

- బాధితులందరినీ ఆదుకుంటా
- ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 8,వాకాడు (రాయలసీమ బ్యూరో) :

మైచాంగ్ తుఫాను బాధితులందరికీ అండగా ఉంటాం. నాలుగు రోజుల్లో ఒకవైపు పరిహారం చెల్లింపులు, మరోవైపు అధికారుల నివేదిక మేరకు రూ.32 కోట్ల తక్షణ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రతిపదికన పూర్తి చేస్తాం. దెబ్బతిన్న ప్రతి ఎకరా పంటకు పరిహారం చెల్లించే చర్యలు తీసుకుంటాం. ఎవ్వరూ అధైర్య పడవద్దు. " అని ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. తుఫాను దెబ్బతిన్న ప్రాంతాల సందర్శనలో భాగంగా ఈరోజు ఆయన తిరుపతి జిల్లా వాకాడు మండలానికి వచ్చారు. మండలంలో స్వర్ణముఖి నదికి పడిన గండిని పరిశీలించారు. బాలిరెడ్డి పాలెం వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శన ద్వారా ఇటు తిరుపతి అటు నెల్లూరు జిల్లాల్లో నష్టాన్ని తిలకించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి, నెల్లూరు జిల్లా కలెక్టర్ హరినారాయణ తమ జిల్లా పరిధుల్లో సంభవించిన నష్టాలను వివరించారు. అనంతరం అక్కడ ఏర్పాటైన సభలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ%్రా% కురవాల్సిన వర్షపాతంలో సగం వర్షం నాలుగైదు రోజుల్లో కురవడంతో జిల్లాలో అపార నష్టం సంభవించిందని గుర్తించామన్నారు.పటిష్టమైన సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థల ద్వారా నీటి ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో, ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో అధికారులు కషి చేశారన్నారు. తుఫాను బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీతో పాటు ప్రతి బాధిత కుటుంబానికి తక్షణ ఉపశమన సహాయం కింద రూ.2,500 అందిస్తున్నామని చెప్పారు. మరో నాలుగు రోజుల్లో పరిహారం అందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొంటూ తక్షణ మరమ్మతులతో చేసే పునరుద్ధరణ పనులు కూడా చేపట్టేందుకు అధికారుల ప్రతిపాదన మేరకు రూ.32 కోట్లు మంజూరు చేస్తామని చెప్పారు. ఇప్పటి లెక్కల ప్రకారం దాదాపు 13వేల ఎకరాల వరిపంట, 7 వందల ఎకరాల ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లిందని, ఆ నష్టానికి పరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని చెబుతూ నష్టపోయిన ప్రతి రైతుకు సహాయం అందుతుందని, ఆ విషయంలో రైతులు ధైర్యంగా ఉండాలని కోరారు. స్వర్ణముఖి గండి పడిన చోటిని చూశానని, స్థానికుల కోరికపై శాశ్వత పరిష్కారం కింద రూ.30 కోట్లతో బ్రిడ్జిని నిర్మించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆపై వేదిక వద్ద కొందరు బాదితులతో మాట్లాడి వారినుంచి వినతి పత్రాలను స్వీకరించారు. అంతకుముందు రేణిగుంట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్ లో కోట మండలం కేంద్రం విద్యానగర్ మైదానం చేరుకున్నారు. ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి వెంట జిల్లా ఇంచార్జి మంత్రి

అయిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కె.నారాయణ స్వామి, రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి వున్నారు. విద్యానగర్ హెలిప్యాడు చేరుకున్న ముఖ్యమంత్రికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గోవర్ధన్ రెడ్డి, నెల్లూరు జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణ, తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ సభ్యులు యం.గురుమూర్తి, నెల్లూరు జిల్లా జడ్పీ ఛైర్ పర్సన్ అరుణమ్మ, ఎమ్మెల్సీలు యం.మురళి, కల్యాణ చక్రవర్తి, పి.చంద్ర శేఖర్ రెడ్డి, ఎమ్మెల్యేలు సత్యవేడు గూడూరు, సూళ్లూరుపేట, ఆత్మకూరు, ఆదిమూలం, వరప్రసాద్, సంజీవయ్య, విక్రమ్ రెడ్డి –వెంకటగిరి నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇంచార్జి రామ్ కుమార్ రెడ్డి, తదితరులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.

మహిళలకు పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో ప్రయాణం ఉచితం

- జివో విడుదల

టీ మీడియా, డిసెంబర్ 8, హైదరాబాద్

తెలంగాణలో మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈరోజు మధ్యాహ్నం నుంచి రాష్ట్రంలో బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపింది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఇదొకటి. అయితే, పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మాత్రమే మహిళల ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. రూట్ బస్సులలో మాత్రమే ప్రయాణం ఉచితం అని ప్రభుత్వం ప్రకటించింది.. ఈ ఉచిత పథకం సిటీ సర్వీస్ లకు వర్తించకపోవచ్చు%్రా% ఎందుకుంటే సిటీ బస్సు ల ప్రయాణ ప్రస్తావన జివోలో పేర్కొనక పోవడం విశేషం..

ఎంపీ పదవికి రాజీనామా చేసిన సీఎం రేవంత్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 8,ఢిల్లీ:

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి చేరుకున్నారు. సీఎం హోదాలో రేవంత్ రెడ్డి తొలి సారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఎంపీ పదవికి ఆయన రాజీనామా చేశారు. లోకసభ స్పీకర్ ఓం బిర్లాను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. ఈ మేరకు శుక్రవారం లోకసభ స్పీకర్ ఓం బిర్లాకు తన రాజీనామా లేఖను సమర్పించారు. రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ వ్యవహారాల మాజీ ఇన్చార్జి మణికం ఠాకూర్ స్పీకర్ ను కలిశారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో మల్కాజ్ గిరి స్థానం నుంచి రేవంత్ రెడ్డి ఎంపీగా గెలిచారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేయడంతో ఎంపీ పదవికి రేవంత్ రాజీనామా చేశారు. రేపు రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయనున్నారు.

స్పీడ్ పెంచిన రేవంత్ సర్కార్

6 గ్యారంటీల అమలుపై రేవంత్ సర్కార్ స్పీడ్ పెంచింది. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి తొలి సంతకం చేశారు. 6 గ్యారంటీల అమలుపై గురువారం క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రేపు శనివారం అసెంబ్లీ వాయిదా తర్వాత అసెంబ్లీ ప్రాంగణం నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అనంతరం అక్కడి నుంచి నిమ్స్ కు వెళ్లి ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించనున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పది లక్షలతో ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది.

తెలంగాణ ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీ

టీ మీడియా, డిసెంబర్ 8, హైదరాబాద్:

తెలంగాణ అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా ఆరు సార్లు శాసనసభకు ఎంపికైన ఎంఐఎం నేత అక్బరుద్దీన్‌ను నియమించారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో శనివారం ఆయన ప్రమాణస్వీకారం చేయించనున్నారు. శనివారం నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. నాలుగో రోజులపాటు ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. కొత్త స్పీకర్‌ను ఎన్నుకునే వరకు అక్బరుద్దీన్ ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించనున్నారు. సీనియారిటీ ప్రకారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రొటెం స్పీకర్‌గా వ్యవహరించాల్సి ఉంది. ఆయన 8 సార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. కానీ ఆయన కాలు జారిపడటంతో గాయాలయ్యాయి. దాంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. వైద్యులు ఆయనకు 2 వారాల పాటు విశ్రాంతి అవసరమని చెప్పారు. ఇక తర్వాత వరుసలో బీఆర్ఎస్ నుంచి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉండగా, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఉన్నారు. కాంగ్రెస్ నేతలు ఇద్దరూ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. దాంతో రేవంత్ సర్కారు అక్బరుద్దీన్ ఒవైసీ వైపు మొగ్గుచూపింది. ప్రభుత్వ వినతిని అక్బరుద్దీన్ స్వీకరించారు.

ప్రజల కష్టాలు మరో మూడు నెలల్లో తొలగిపోతాయి

- టిడిపి అధినేత చంద్రబాబు

టీ మీడియా, డిసెంబర్ 8, గుంటూరు :

టిడిపి అధినేత చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. శుక్రవారం ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరిన చంద్రబాబు.. పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. నేడు తెనాలి, వేమూరు, బాపట్ల నియోజకవర్గాల్లో పర్యటించి, రాత్రికి బాపట్లలోనే బస చేయనున్నారు. పర్యటనకు వెళుతూ.. మార్గంలో దేవేంద్రపాడు వద్ద నిరసన చేస్తున్న రైతులను చూసి వారిని కూడా పరామర్శించి మాట్లాడారు. పంట నష్టం అంచనాకు ప్రభుత్వం ఇంతవరకు రాలేదని చెప్పారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రజల కష్టాలు మరో మూడు నెలల్లో తొలగిపోతాయని అన్నారు. తాను పర్యటిస్తున్నానని ఆ కారణంగా జగన్ హడావుడిగా బయలుదేరారని విమర్శించారు. పొలాల్లో ఉండి రైతుల కష్టాలు తెలుసుకోవాల్సిన మంత్రులు ఎక్కడ ఉన్నారని నిలదీశారు. పంట బీమా ప్రీమియం కూడా చెల్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని చంద్రబాబు ధ్వజమెత్తారు.

మల్కాజిగిరి ప్రజలకు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

టి మీడియా, డిసెంబర్ 8, ఢిల్లీ :

ఎంపీ పదవికి రాజీనామా చేసిన సందర్భంగా మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ (ట్విటర్) వేదికగా బహిరంగ లేఖ రాశారు. "అప్రతిహత అధికారాన్నే అస్త్రంగా చేసుకుని, అణచివేతనే మార్గంగా ఎంచుకుని, ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకే లేకుండా చేయాలని పాలకులు కక్షగట్టినప్పుడు.. తెలంగాణలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రశ్నించే గొంతుకకు ప్రాణం పోసిన గడ్డ మల్కాజిగిరి. కొడంగల్‌లో పోలీసు నా ఇంటిపై పడి, నన్ను నిర్బంధించడం చూసిన ఇక్కడి ప్రజలు ఆరు నెలలు తిరగకముందే నన్ను గుండెల్లో పెట్టుకున్నారు. ప్రశ్నించే గొంతుకగా మార్చి తెలంగాణ మొత్తానికి రక్షణగా నిలబెట్టింది ఈ ప్రాంతం. ఈ రోజు మీ రేవంత్ అన్న సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ

మిగతా 3 లో

విద్యుత్ అప్పులు.. బకాయిలు లెక్కలు తేల్చండి

- ట్రాన్స్ కో, జెన్ కోలకు సిఎం ఆదేశం

టీ మీడియా, డిసెంబర్ 8,హైదరాబాద్ :

2014 జూన్ 2 ముందు ఉన్న పరిస్థితి.., ప్రస్తుత ఉన్న పరిస్థితి పూర్తి నివేదిక ఇవ్వాలని ట్రాన్స్ కో, జెన్ కో అధికారులను సిఎం రేవంత్ ఆదేశించారు..నేడు సెక్రటేరియట్ లో సీఎం రే విద్యుత్ పై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ శాఖ సమీక్షలో విద్యుత్ శాఖ స్పెషల్ సీఎస్ సునీల్ శర్మ, సింగరేణి సిఎండి శ్రీధర్, విద్యుత్ శాఖ జేఎండి శ్రీనివాసరావు, ఎస్పీడిసియేఎల్ సిఎండి రఘుమారెడ్డి, ఎన్పీడీసీఎల్ సిఎండి గోపాల్ రావు, జెన్ కో, ట్రాన్స్ కో విద్యుత్ సంస్థల డైరెక్టర్లు పాల్గొన్నారు.రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, కొనుగోలుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఉన్నతాధికారులు ఇచ్చారు. 85 వేల కోట్ల నష్టం వచ్చిందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ నుంచి రావలసిన

బకాయిలు రాకపోవడం, ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ బిల్లులు చెల్లింపులు జరగకపోవడం, రైతుల ఉచిత విద్యుత్ వాడకం వాటాను ప్రభుత్వం చెల్లించకపోవడం వల్లే ఈ నష్టాలకు కారణమని వివరించారు..అధికారులు చెప్పిన విషయాలు విన్న రేవంత్ . 2014 జూన్ 2 కంటే ముందు పరిస్థితులు, తర్వాత విద్యుత్ ఉత్పత్తి, కొనుగోలు, ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరాలు స్పష్టంగా ఇవ్వాలని తెలిపారు. మరోవైపు సీఎండీ ప్రభాకర్ రావు గైర్హాజరు కావడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు .దీంతో సీఎం ఈరోజు సమావేశానికి ఎందుకు హాజరు కాలేదో తెలుపాలని అన్నారు. కాగా, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు ఇటీవల రాజీనామా చేశారని తెలిపారు. అయితే దీంతో సీఎం రేవంత్ రెడ్డి సీఎండీ ప్రభాకర్ రావు రాజీనామాను ఆమోదం తెలపవద్దని సమీక్షకు ఆయన్ను కూడా పిలవాలని ఆదేశాలు జారీ చేశారు.

ఆహ్వానం అందలేదు :సిఎండి ప్రభాకరరావు

సెక్రటేరియట్‌లో జరిగిన విద్యుత్ శాఖపై రివ్యూకు సంబంధించి తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ ప్రభాకర్ రావు అన్నారు. ముఖ్యమంత్రి పిలిస్తే వెళ్లకుండా ఎందుకు ఉంటానని ఆయన ప్రశ్నించారు. విద్యుత్ శాఖ నుంచి కానీ, సీఎంవో నుంచి కానీ తనకు ఎలాంటి ఆహ్వానం అందలేదని పేర్కొన్నారు. తనకి ఆహ్వానం అంది ఉంటే కచ్చితంగా సమావేశానికి హాజరయ్యే వాడినని స్పష్టం చేశారు.

నేటి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం

టీ మీడియా, డిసెంబర్ 8,హైదరాబాద్:

నేటినుంచే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాబోతున్నాయి. నూతన శాసనసభను రేపు సమావేశ పరచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఈ మేరకు కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సమావేశం కంటే ముందే ప్రోటెం స్పీకర్ ను నియమించాల్సి ఉంటుంది.ఎన్నికైన సభ్యుల్లో సీనియర్ ఒకరిని ప్రోటెం స్పీకర్ గా గవర్నర్ నియమిస్తారు.ప్రోటెం స్పీకర్ చే రాజ్ భవన్ లో గవర్నర్ ప్రమాణస్వీ కారం చేయిస్తారు. మిగిలిన ఎమ్మెల్యేల చేత ప్రోటెం స్పీకర్ శాసనసభలో ప్రమాణ స్వీకారం చేయి స్తారు.సభ్యుల ప్రమాణ స్వీకార అనంతరం సభాపతి ఎన్నిక చేపడ తారు.తెలంగాణ శాసనసభ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ కుమార్ ను ఎన్ను కున్న విషయం తెలిసిందే.

3 రాష్ట్రాలకు అబ్జర్వర్లను ప్రకటించిన బీజేపీ

టీ మీడియా, డిసెంబర్ 8, న్యూఢిల్లీ:

రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విక్టరీ కొట్టిన విషయం తెలిసిందే. అయితే ఆ రాష్ట్రాలకు ఇంత వరకు సీఎంలు ఎవరన్న దానిపై క్లారిటీ లేదు. ముఖ్యమంత్రుల విషయాన్ని తేల్చేందుకు శుక్రవారం బీజేపీ ముగ్గురు పరిశీలకులను ప్రకటించింది. బీజేపీ సీనియన్ నేతలు రాజ్‌నాథ్ సింగ్, మనోహర్ లాల్ ఖట్టర్, అర్జున్ ముండాలను అబ్జర్వర్లుగా ప్రకటించారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో లెజిస్లేటివ్ పార్టీ నేత ఎంపిక విషయంలో ఈ పరిశీలకులు కీలక పాత్ర పోషించనున్నారు. లెజిస్లేటివ్ పార్టీ నేతలే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రులు కానున్నారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు పార్టీ నేతలు సరోజ్ పాండే, వినోద్ తవడే.. రాజస్తాన్‌కు సెంట్రల్ అబ్జర్వర్లుగా వెళ్లనున్నారు. ఇక మధ్యప్రదేశ్‌కు ఖట్టర్‌తో పాటు పార్టీ నేతలు కే లక్ష్మణ్, ఆశా లక్రాలు అబ్జర్వర్లుగా వెళ్తారు. చత్తీస్‌ఘడ్‌కు అర్జున్ ముండాతో పాటు మరో కేంద్ర మంత్రి సరబానంద సోనావాల్, దుశ్యంత్ కుమార్ గౌతమ్‌లు సెంట్రల్ అబ్జర్వర్ పాత్ర పోషించనున్నారు.

నాలుగు రాష్ట్రాల్లో స్వల్పంగా కంపించిన భూమి

టీ మీడియా, డిసెంబర్ 8, హైదరాబాద్:



గుజరాత్, మేఘాలయా, తమిళనాడు, కర్ణాటకలో వరుస భూకంపాలు వచ్చాయి. శుక్రవారం ఉదయం 6.52 గంటలకు కర్ణాటకలోని విజయపురాలో భూమి కంపించింది. దీని తీవ్రత 3.1గా నమోదయిందని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ తెలిపింది. 45 నిమిషాల వ్యవధిలో తమిళనాడులోని చంగల్పట్టులో కూడా భూకంపం వచ్చింది. ఉదయం 7.39 గంటలకు 3.2 తీవ్రతతో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని, భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు చోటుచేసుకున్నాయని ఎన్‌సీఎస్ వెల్లడించారు. ఉదయం 8.46 గంటలకు మేఘాలయాలోని షిల్లాంగ్‌లో భూమి కంపించింది. దీని తీవ్రత 3.8గా నమోదయిందని అధికారులు తెలిపారు. ఇక గుజరాత్‌లోని కచ్‌లో ఉదయం 9 గంటలకు భూకంపం వచ్చింది. భూ అంతర్భాగంలో 20 కిలోమీటర్ల లోతులో భూమి కంపించిందని వెల్లడించారు. ఈ నాలుగు భూకంపాల వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదన్నారు.

వరుసగా ఐదోసారీ వడ్డీరేట్లు యథాతథం..

టీ మీడియా, డిసెంబర్ 8, ముంబై :

వరుసగా ఐదోసారి కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతున్నట్లు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ) ప్రకటించింది. బుధవారం ప్రారంభమైన ఆర్‌బిఐ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను శక్తికాంత దాస్ శుక్రవారం ప్రకటించారు. అభివృద్ధి చెందుతున్న స్థూల ఆర్థిక పరిణామాలపై వివరణాత్మక అంచనా తర్వాత, రెపోరేటును మార్చకుండా 6.5 శాతం వద్ద స్థిరంగా కొనసాగించాలని ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు శక్తికాంత్ దాస్ పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ అంచనా వేసిన దానికంటే మెరుగ్గా ఉందని అన్నారు. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని తగ్గించే ప్రయత్నాలలో భాగంగా మే 2022 నుండి ఆర్‌బిఐ రెపోరేటును మొత్తం 250 బేసిస్ పాయింట్లకు పెంచింది. ఇది అక్టోబర్‌లో నాలుగు నెలల కనిష్టానికి 4.87 శాతానికి పడిపోయింది. అయితే రెపోరేటు 4 శాతం మధ్యకాలిక లక్ష్యం కంటే ఎక్కువగానే ఉంటుందని భావిస్తున్నారు.

బస్సులో చెలరేగిన మంటలు.. తప్పిన పెను ప్రమాదం

టీ మీడియా, డిసెంబర్ 8, హైదరాబాద్ :

బస్సు డ్రైవర్ అప్రమత్తతో పదుల సంఖ్యలో ప్రయాణికుల ప్రాణాలను కాపాడింది. ఆయన ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా పెను నష్టం జరిగి ఉండేది. హైదరాబాద్ నుంచి ప్రయాణికులతో ముంబై వెళ్తున్న ప్రైవేటు బస్సు అర్ధరాత్రి సమయంలో సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం భూదేరా శివారులో ప్రమాదానికి గురైంది. బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన డ్రైవర్ రోడ్డు పక్కన బస్సును నిలిపివేసి ప్రయాణికులను అలర్ట్ చేశాడు. దీంతో ప్రయాణికులు క్షణాల్లోనే బస్సును ఖాళీ చేశారు. ఆ వెంటనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే, ప్రయాణికుల లగేజీలు, ఇతర వస్తువులు కాలి బూడిదయ్యాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్టు అనుమానిస్తున్నారు. ప్రయా ణికులను వేరే బస్సులో గమ్యస్థానాలకు చేర్చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

24 గంటల్లో 9 మంది నవజాత శిశువులు మృతి

- విచారణకు ఆదేశం

టీ మీడియా, డిసెంబర్ 8, కోల్‌కతా :

పశ్చిమబెంగాల్‌లో 24 గంటల్లో రెండేళ్ల చిన్నారి సహా 9 మంది నవజాత శిశువులు మృతి కలకలం సృష్టిస్తోంది. ముర్షిదాబాద్ మెడికల్ కాలేజీ మరియు ఆస్పత్రిలో జరిగిన ఈ ఘటనపై విచారణకు ఆదేశించినట్లు శుక్రవారం ఓ అధికారి తెలిపారు. నవజాత శిశువుల్లో ఎక్కువమంది పోషకాహార లోపం, పుట్టుకతో వచ్చే వ్యాధులు మరియు 500 లేదా 600 గ్రాముల తక్కువ బరువుతో ఉన్నారని, దీంతో వారిని రక్షించలేకపోయామని ముర్షిదాబాద్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు వైస్ ప్రిన్సిపల్ అమిత్ కుమార్ దాహ్ తెలిపారు. ఇటువంటి సందర్భాలలో నిర్ణీత సమయానికి చికిత్స అందాల్సి వుందని, కానీ అప్పటికే సమయం మించిపోయిందని అన్నారు. జంగీపూర్ సబ్-డివిజనల్ హాస్పిటల్ పునరుద్ధరణలో ఉండటంతో వారి కేసులన్నింటినీ ముర్షిదాబాద్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌కు వెళ్లాల్సిందిగా సూచిస్తున్నారని దాహ్ తెలిపారు. జంగీపూర్ నుండి ఇక్కడికి తీసుకురావడంతో చికిత్సకు ఐదు గంటల ఆలస్యమైందని పేర్కొన్నారు. ఇతర జిల్లాల నుండి వచ్చే రోగులను చేర్చుకోవడంతో .. 300 రోగులకు కేవలం 130 పడకలు మాత్రమే ఉన్నాయని అన్నారు. ఇటీవల మహారాష్ట్రలోనూ ఇదే తరహా ఘటనలు చోటుచేసుకున్నాయి. అక్టోబర్ నెల మొదటి వారంలో నాన్దేడ్ ఆస్పత్రిలో 24 గంటల్లో 12 నవజాత శిశువులు సహా 24 మంది మరణి. ఈ ఘటనపై మహారాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే.

తండ్రిని బండరాయితో కొట్టి హత్య చేసిన కొడుకు

టీ మీడియా, డిసెంబర్ 8, పెద్దపల్లి బ్యూరో :

తండ్రిని కొడుకు చంపిన దారుణ ఘటన తెలంగాణ రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే.. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని పూసాలలో తీగల నరసయ్య తీగల రాజేశం అనే తండ్రి కొడుకుకులు నివాసం ఉంటున్నారు. అయితే వాళ్ళు పండించిన పంటను విక్రయించేందుకు పూసాలలోని ఐకెపి సెంటర్ కి తీసుకు వెళ్లారు. అనంతరం పూసాలలోని ఐకెపి సెంటర్లో ధాన్యం విక్రయిస్తుండగా తండ్రి కొడుకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో తీగల నరసయ్య కొడుకు తీగల రాజేశం ఆవేశానికి లోనైయ్యాడు. క్షణికావేశంలో విచక్షణ కోల్పోయిన తీగల రాజేశం కన్న తండ్రిని పక్కనే ఉన్న బండరాయితో తన తండ్రి తీగల నరసయ్య తల పైన బలంగా కొట్టాడు. దీంతో తీవ్ర రక్తస్రావానికి గురైన తీగల నరసయ్య మృతిచెందారు. ఈ ఘటన గురించి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటీన ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. కాగా తీగల నరసయ్య మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం తరలించారు. కాగా ఈ హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

సీఎం రేవంతురెడ్డి రాకతో.. ప్రజలకు స్వేచ్ఛ లభించింది

- జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

టీ మీడియా, డిసెంబర్ 8, పెబ్బేరు:

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాలు కేసీఆర్ పాలనతో విసిగివేసారి నరకయాతన అనుభవించిన తెలంగాణ ప్రజానీకానికి సీఎం రేవంత్ రెడ్డి రాకతో సంతోషం కట్టలు తెంచుకుంది. రాష్ట్ర ప్రజలు ప్రజా దర్బార్ భేష్ అంటున్నారు. కాంగ్రెస్ హాయంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రచ్చబండ పేరుతో నేరుగా ప్రజల కష్టాలు తెలుసుకునే వారు. పది సంవత్సరాలు కుటుంబ పొగరెక్కిన పాలన కేసీఆర్ పాలనలో అహంభావ దుర్మార్గం అంటే ఏంటో.. ధొర పాలన అంటే ఏమిటో కళ్ళారా రాష్ట్ర ప్రజలు చూశారు. పదేళ్ల తర్వాత తెలంగాణలో మళ్ళీ కన్నతల్లి లాంటి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను భేష్ అంటున్నారు. ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది.

పెంపుడు కుక్క పై మానవత్వం చాటిన యజమాని

- స్వేచ్ఛ జేఏసీ రాష్ట్ర కోకన్వీనర్ బొల్లి ఆదామ్ రాజ్

టీ మీడియా, డిసెంబర్ 8, వనపర్తి బ్యూరో :

పానుగల్లు గ్రామంలో బొల్లి ఆదాం రాజ్ కుటుంబ సభ్యులు ప్రకృతి జంతు ప్రేమికులు కావడంతో పమేరియన్ జాతికి చెందిన ఒక డాగ్ నో 13 సంవత్సరాల క్రితం కొనుగోలు చేశారు. దాని పేరు లూసీ ఈ లూసిని ఇంట్లో ఒక చిన్న పిల్లల మాదిరి ఎంతో ప్రేమతో అన్యోన్యంగా ఇంట్లో ఒక కుటుంబ సభ్యులుగా దానికి అన్ని మాటలు నేర్పించి అది మమ్మల్ని వారు దానిని చూడకుండా ఒక్కరోజు కూడా గడపని పరిస్థితి అయితే వారం రోజుల క్రితం వాంతులు జ్వరము అన్నం తినకపోవడం కారణంగా వనపర్తి వెటర్నటి హాస్పిటల్లో రోజు తీసుకెళ్లి రెండు సెలైన్ బాటిల్స్ మూడు ఇంజక్షన్స్ ఇప్పించే వారు గురువారం కూడా హాస్పిటల్కు తీసుకు వెళ్లే క్రమంలో ఇంటి దగ్గర ప్రాణాలు కోల్పోవడం జరిగింది. దాని మరణాన్ని చూసి ఒక్కసారి వారు దుఃఖాన్ని ఆపుకోలేక పోయారు. కన్నీరు మున్నీరయ్యారు. హైదరాబాదులో ఉన్న వారి కుమారుడు కూడా రావడం జరిగింది. అందరం కలిసి పూలమాలలతో దాని వారి సొంత వ్యవసాయ భూమిలో మానవత దకదంతో అంత్యక్రియలు నిర్వహించారు. ఇప్పటికీ ఆ లూసి ని దానితో ఉన్న అనుబంధాన్ని తలుచుకుంటూ వారి పిల్లలు కన్నీరు పెడుతున్నారు. ఏది ఏమైనా దానిపై వారు చూపిన ప్రేమ వారిపై అది చూపిన ప్రేమ ఎవరు వెలకట్టలేనిది.

కాంగ్రెస్ నాయకుడి నివాసాలపై ఐటీ దాడులు

- రూ.100 కోట్లకుపైగా నగదు సీజ్

టీ మీడియా, డిసెంబర్ 8,భువనేశ్వర్:

ఒడిశా కాంగ్రెస్ నాయకుడు, రాజ్యసభ ఎంపీ ధీరజ్ సాహుకు చెందిన పలు ప్రాంతాల్లో ఆదాయపన్ను శాఖ (ఐటీ) శుక్రవారం (డిసెంబర్ 8) వరుస దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో రూ.100 కోట్లకు పైగా నగదును స్వాధీనం చేసుకోవడం సంచలనంగా మారింది. ఒడిశా, జార?ండ్ లో సాహుకు చెందిన నివాసాలపై బుధవారం నుంచి ఐటీ దాడులు నిర్వహిస్తోంది. ప్రస్తుతం ఒడిశాలోని బౌద్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్‌కు సంబంధించిన ప్రాంగణాల్లో దాడులు కొనసాగుతాయి. ఆదాయపు పన్ను శాఖ వర్గాల సమాచారం ప్రకారం..

ధీరజ్ సాహు కుటుంబ సభ్యులు మద్యం తయారీ వ్యాపారం చేస్తున్నారు. ఒడిశాలో ఆయనకు అనేక మద్యం తయారీ కంపెనీలు ఉన్నాయి. ఈ క్రమంలో ఒడిశాలోని బౌద్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్‌కి సంబంధించిన పలు ప్రదేశాల్లో ఐటీ దాడులు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా మద్యం తయారీ, డిస్ట్రిబ్యూషన్ కంపెనీలపై ఐటీ దాడులు జరుగుతున్నాయి. బుధవారం నుంచి ఐటీ శాఖ దాడులు నిర్వహిస్తోంది. ఈ దాడుల్లో భారీగా నగదు పట్టుబడుతోంది. సంబల్‌పూర్, బోలంగీర్, తితిలాగఢ్, బౌధ్, సుందర్‌ఘర్, రూర్కెలా, భువనేశ్వర్‌లలో దాడులు జరుగుతున్నాయి. పట్టుబడిన నగదును లెక్కించేందుకు కౌంటింగ్ మిషన్స్, 30 మందికి పైగా అధికారులను వినియోగిస్తున్నారు. మరోవైపు ఈ వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ జరిపించాలని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) డిమాండ్ చేసింది. ఈ వ్యవహారంలో ఇతర కాంగ్రెస్ ఎంపీలు ప్రమేయం ఉంటుందని రాజ్యసభ సభ్యుడు (%వీ%), జార?ండ్ బీజేపీ మాజీ చీఫ్ దీపక్ ప్రకాష్ ఎక్స్ వేదికగా పోస్ట్ షేర్ చేశారు. దాడులకు సంబంధించిన ఓ ఫొటోను షేర్ చేస్తూ.. ఇవి ఒకే ఒక కాంగ్రెస్ ఎంపీ ఇంటి నుంచి దాడిలో స్వాధీనం చేసుకున్న నగదుకు సంబంధించిన ఫొటోలు. 70 యేళ్లలో ఇలా దేశాన్ని దోచుకున్న వారు ఇంకెంత మంది ఊహించండి అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు. ముఖ్యమంత్రి హేమంత్ శర్మ ప్రభుత్వంలో జరుగుతున్న వేల కోట్ల కుంభకోణానికి ఇది కేవలం ఒక ఫిగర్ కాదు. అవినీతికి ఒక చిన్న ఉదాహరణగా తాజా సంఘటన నిరూపిస్తోందంటూ పేర్కొన్నారు. బీజేపీకి చెందిన అమర్ కుమార్ బౌరీ కూడా ఎక్స్‌లో అదే చిత్రాన్ని పంచుకుంటూ.. 'అందిన సమాచారం ప్రకారం, డబ్బును లెక్కించడానికి తీసుకొచ్చిన యంత్రం కూడా పని చేయడం ఆగిపోయింది' అంటూ ఎద్దేవా చేశారు. భువనేశ్వర్ లో జరుగుతున్న దాడులు ఐటీ డైరెక్టర్ సంజయ్ బహదూర్ పర్యవేక్షిస్తున్నారు.

'కాంగ్రెస్ హామీలను ప్రజలు రాసి పెట్టుకున్నారు'

- మాజీ మంత్రి కేటీఆర్

టీ మీడియా, డిసెంబర్ 8, హైదరాబాద్ :

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చేలా చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ప్రజలకు అందించాలని.. లేని పక్షంలో తాము ప్రజల గొంతుకను వినిపిస్తామన్నారు. ఇక ఇప్పటి వరకూ తాము సాధించిన ప్రతీ విజయంలో బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్రంగా శ్రమించారన్నారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు సాధించామని దీని వెనుక పార్టీ శ్రేణులు, కార్యకర్తల కషి ఉందన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన మూడు రోజుల్లో బీఆర్ఎస్?కి మంచి సింపతీ వచ్చిందన్నారు. "అయ్యో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేదా. కేసీఆర్ సీఎంగా లేరా అంటూ మెసేజ్ ల రూపంలో ఫీడ్ బ్యాక్ వస్తోందని.. కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన వారు కూడా వీడియోలు, మెసేజ్?లలో అన్నా ఇట్ల అయిపోయిందని సింపతి వ్యక్తం చేస్తున్నారని" అని తెలిపారు. రైతులకు రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీ జర్నీ, ప్రతి ఒక్కరికి ఇళ్ళు కట్టిస్తాం వంటి హామీలు కాంగ్రెస్ ఇచ్చిందని చెప్పారు. ఇవన్నీ ప్రజలు రాసిపెట్టుకున్నారని.. మరోసారి గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఆ హామీలు నేరవేర్చపోతే ప్రజల తరపున కొట్లాడుతామన్నారు. ప్రతిపక్ష పాత్రను అద్భుతంగా పోషిస్తామని తెలిపారు. "కాంగ్రెస్ హామీలు నేరవేర్చకపోతే ప్రజలు గమనిస్తారు. మా పని మేం చేసుకుంటూ పోతాం. ప్రజలు కాంగ్రెస్ పాలన గురించి ఆలోచన చేస్తారు. త్వరలోనే మళ్లీ మేం ప్రజల విశ్వాసాన్ని చొరగొంటాం అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓటమి స్పీడ్ బ్రేకర్ లాంటిది కార్యకర్తలు అధైర్యపడొద్దని ధైర్యం చెప్పారు. కొంత నిరాశ ఉన్న మాట వాస్తవమే అయినా ఓటమికి భయపడేది లేదన్నారు.

ఉచితం పేరుతో ప్రజలను సోమరులుగా చేస్తున్న ప్రభుత్వాలు

- త్రిదండి చిన జీయర్ స్వామి

టీ మీడియా, డిసెంబర్ 8, బావులపాడు:

సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వాలు పలు ఉచితాలు ఇస్తూ ప్రజలను సోమరులుగా ప్రభుత్వాలు మారుస్తున్నాయంటూ చినజీయర్ స్వామి విమర్శించారు. సంక్షేమ పేరుతో పలు రాయితీలను ఇస్తుండటాన్ని ఆయన తప్పుబట్టారు. కృష్ణా జిల్లా బావులపాడు మండలం వీరపల్లిలో విజయా డెయిరీ కొత్త యూనిట్ ను చిన్న జీయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూర్చుంటే ఒకటి, నడిస్తే ఒకటి, పుడితే ఒకటి, నడిస్తే ఒకటి, తింటే ఒకటి, తినకపోతే ఒకటి, పడుకుంటే మరొకటి ఇలా ప్రతి దానికి రాయితీలు, ఉచితాలు ఇస్తూ ప్రజలను బలహీనులుగా, బద్ధకస్తులుగా చేస్తున్నారని అన్నారు. అన్నీ మనింటికే చేరుతుంటే ఇక పని చేయడం ఎందుకులే అనే ధోరణిలో ప్రజలు ఉన్నారని వ్యాఖ్యానించారు.

అభిమానులు ఎవరూ హాస్పిటల్‌కు రావొద్దు

- ఎమ్మెల్యే హరీశ్ రావు

టీ మీడియా, డిసెంబర్ 8, హైదరాబాద్ :

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను పరామర్శించేందుకు ఎవరూ హాస్పిటల్ రావొద్దని అభిమానులకు ఎమ్మెల్యే హరీశ్ రావు విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ ఆరోగ్యం నిలకడగానే ఉందని అభిమానులు ఆందోళన చెందవద్దన్నారు. కాగా, కేసీఆర్‌ను పరిశీలించిన వైద్యులు తుంటి ఎముక విరిగినట్లు గుర్తించారు. దీంతో ఐసీయూకి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కేసీఆర్ కోలుకోవడానికి ఆరు నుంచి ఎనిమిది వారాలు పడుతుందని హరీశ్ రావు తెలిపారు.

తండ్రిని కొట్టి చంపిన కొడుకు

టీ మీడియా, డిసెంబర్ 8,పెద్దపల్లిబ్యూరో :

తండ్రిని కొడుకు చంపిన దారుణ ఘటన పెద్దపెల్లి జిల్లాలోని పూసాల గ్రామంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే.. పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని పూసాల గ్రామం లో తీగల నరసయ్య తీగల రాజేశం అనే తండ్రి కొడుకుకులు నివాసం ఉంటున్నారు. అయితే వాళ్ళు పండించిన పంటను విక్రయించేందుకు పూసాలలోని ఐకెపి సెంటర్ కి తీసుకు వెళ్లారు. అనం తరం పూసాలలోని ఐకెపి సెంటర్లో ధాన్యం విక్రయి స్తుండగా తండ్రి కొడుకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో తీగల నరసయ్య కొడుకు తీగల రాజేశం ఆవేశానికి లోనై య్యాడు. క్షణికా వేశంలో విచక్షణ కోల్పో యిన తీగల రాజేశం కన్న తండ్రిని పక్కనే ఉన్న బండరాయితో తన తండ్రి తీగల నరసయ్య తల పైన బలంగా కొట్టాడు.

మిజోరాం ముఖ్యమంత్రిగా లాల్దుహోమా ప్రమాణస్వీకారం

టీ మీడియా, డిసెంబర్ 8, ఐజ్వాల్ :

మిజోరాం ముఖ్యమంత్రిగా జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ (జెడ్‌పిఎం) అధ్యక్షుడు లాల్దుహోమా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ హరిబాబు కంభంపాటి తన కార్యాలయంలో లాల్దుహోమాతో ప్రమాణం చేయించారు. ఆయనతో పాటు 11 మంది జెడ్‌పిఎం నేతలు కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్ఎఫ్) అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జోరమ్‌తాంగా, ఎంఎన్ఎఫ్ శాసనసభా పక్ష నేత లాల్‌చందమా లాల్టేతో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. మాజీ ముఖ్యమంత్రి లాల్‌థన్హ్వాల్లా కూడా పాల్గొన్నారు. డిసెంబరు 5వ తేదీ మంగళవారం, జెడ్‌పిఎం పార్టీ ప్రధాన నేతగా లాల్దుహోమా, డిప్యూటీ నేతగా కె. సప్దంగ ఎన్నికయ్యారు. ప్రస్తుతం 40 అసెంబ్లీ స్థానాలు కలిగిన మిజోరాంకు అక్టోబర్ 9న పోలింగ్ జరగగా, డిసెంబర్ 4న ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల్లో జెడ్‌పిఎం 27 సీట్లలో విజయం సాధించి, సింగిల్ లార్జెస్ట్ పార్టీగా అవతరించింది.

పరిస్థితులు తీవ్ర ఆవేదనను కలిగించాయి:చంద్రబాబు

టీ మీడియా, డిసెంబర్ 8,అమరావతి:

టీడీపీ అధినేత చంద్రబాబు ఇవాళ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. వేమూరు, తెనాలి, బాపట్ల ప్రాంతాల్లో నీట మునిగిన పంటలను పరిశీలించి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తెనాలి నియోజకవర్గం నందివెలుగు గ్రామంలో తుపానుకు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన చంద్రబాబు రైతులను పరామర్శించారు. మంగళగిరి నియోజకవర్గం రేవేంద్రపాడులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన చేస్తున్న బాధిత రైతులు ఆయనతో తమ కష్టాలు చెప్పుకున్నారు. దీనిపై చంద్రబాబు సోషల్ మీడియాలో తన స్పందన వెలిబుచ్చారు. "తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులు తీవ్ర ఆవేదన కలిగించాయి. చేతికందిన పంట నీట మునిగిన వేళ%రా% రైతుల కష్టం చూస్తే బాధేస్తోంది. కౌలు రైతులు మరింత కుదేలయ్యారు. ప్రభుత్వం వెంటనే బాధిత రైతులను ఆదుకోవాలి. అన్నదాతకు పరిహారంపై ఉదారంగా వ్యవహరించాలి. గ్యారెంటీ లేకుండా పోయిన రైతన్నకు సాగు కొనసాగించేలా ప్రభుత్వం భరోసా ఇవ్వాలి" అని చంద్రబాబు ట్వీట్ చేశారు. వరి పంటను పరిశీలించిన ఫొటోలను కూడా పంచుకున్నారు.

సైకో కిల్లర్ కిష్టప్ప అరెస్టు

టీ మీడియా, డిసెంబర్ 8, వికారాబాద్ :

జిల్లా తాం డూర్‌లో సంచలన ఘటన వెలుగులోకి వచ్చింది. ఉపాధి పేరుతో మహిళలను కిడ్నాప్ చేసి వరుస హత్యలకు పాల్పడుతున్న కిష్టప్ప అనే సైకో కిల్లర్‌ను పోలీ సులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఇటీవల వికారా బాద్ జిల్లాలో జరుగుతోన్న మహిళల వరుస హత్య లను పోలీసులు చేధించారు., రెండు రోజుల క్రితం అడ్డా మీద ఉన్న ఓ మహిళను పని కల్పిస్తానని చెప్పి తీసుకెళ్లి సైకో కిష్టప్ప హత్య చేశాడు. మహిళ కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు సీసీ ఫుటేజీ పరిశీలించగా.. చివరగా కిష్టప్ప మహిళతో మాట్లాడి ఆమెను తీసుకు వెళ్లినట్లుగా గుర్తించామని పోలీసులు తెలిపారు. దీంతో కిష్టప్పను అదుపులోకి తీసుకుని విచారించగా సంచలన విషయాలు బయటపడ్డట్లు పోలీసులు వెల్లడించారు. మహిళను చంపి మూట గట్టి పడేసిన సైకో కిష్టప్ప విచారణలో ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఉపాధి పేరుతో ఇప్పటి వరకు ఆరుగురు మహి ళలను హత్య చేసినట్లు సైకో కిష్టప్ప అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం సైకో తాండూర్ పోలీసుల అదుపులో ఉన్నాడు. కాగా, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



బోగస్ ఓట్లను తొలగించాలి

టీ మీడియా, డిసెంబర్ 8, మహానంది:

ఓటర్లు జాబితాల్లోగల బోగస్ డబుల్ ఎంట్రీ ఓట్లను పరిశీలించి తొలగించాలని మహానంది వైసిపి మండల కన్వీనర్ కొమ్మా మహేశ్వరరెడ్డి, జడ్పీటిసి మహేశ్వరరెడ్డి, పోలింగ్ బూత్ కన్వీనర్ కుంచపు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మహానంది మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలో డబుల్ ఎంట్రీ ఓటర్లను తొలగించాలని కోరుతూ మహానంది తహసిల్దార్ జనార్ధన్ శెట్టి, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానంది మండలంలో సుమారు 900 డబుల్ ఓట్లు ఉన్నాయని, వాటన్నింటినీ పరిశీలించి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైసీపి నాయకులు స్వామిరెడ్డి, బాలవెంకటరెడ్డి, రఘురామిరెడ్డి, గంగిశెట్టి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

10న జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక

టీ మీడియా, డిసెంబర్ 8, జవహర్ నగర్ :

జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఈ నెల 10న స్థానిక క్రీడా పాఠశాలలో ఎంపికలు నిర్వహిస్తామని మేడ్చల్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ తెలిపారు. శామీర్పేట స్పోర్ట్స్ పాఠశాలలో జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికలు నిర్వహిస్తున్నామని శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలపై నైపుణ్యం పెంచుకోవాలని, చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చే క్రీడాకారులకు గుజరాత్లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు 9849612733 నెంబర్ను సంప్రదించగలరు.

ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే

- రావుల చంద్రశేఖర్ రెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 8, వనపర్తి బ్యూరో :

గత15 రోజుల క్రితం పస్పుల.జనార్దన్ అనే నాయి బ్రహ్మనుడు అనారోగ్యంతో బాధపడుతూ మరణించాడు. ఇట్టి విషయాన్ని రావుల చంద్రశేఖరరెడ్డి దృష్టికి కుటుంబంసభ్యులు తీసుకెళ్ళి ఏదైనా ఆర్థిక సహాయం చేయమని కోరారు. స్పందించిన రావుల వారిని ఓదార్చి వారి వదినమ్మ తిరుపతమ్మ గారికి ఖర్చుల కోసం 5000/- రూపాయలు ఆర్థిక సహాయ

కెసిఆర్ త్వరగా కోలుకోవాలనీ ప్రార్థనాలు

- మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి

టీ మీడియా, డిసెంబర్ 8, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, 5వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గొర్ల రాంచందరు లు కెసిఆర్ త్వరగా కోలుకోవాలని తమకు ఇష్టమైన దైవాన్ని ప్రార్థించారు. కెసిఆర్ కి గాయం కావడం బాధాకరం, రాష్ట్రంలోనీ ప్రతి పేద బాగుపడాలనీ, తన వంతు కృషి చేశాడనీ ,ఆయన త్వరగా కోలుకోవాలనీ , ఆరోగ్యాంగా ఉండాలనీ కోరారు.

కేసీఆర్ కుట్రను ప్రజలు తిప్పి కొట్టారు

- పి.శివసాయి, కాంగ్రెస్ నాయకులు

టీ మీడియా, డిసెంబర్ 8, పెబ్బేరు :

పది సంవత్సరాల కర్కశ, నిరంకుశత్వ పాలనకు తెరపడింది. దొరల రాచరిక పాలనకు ప్రజలు మంగళం పాడారు. తెలంగాణ సారథినంటూ, తెలంగాణ పితామహుడిని అంటూ చెప్పుకున్నాడు కేసీఆర్. ఎందరో యువకులు ఆత్మబలిదానాలు చేసుకుంటుంటే చూసి తల్లడిల్లి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ. ఈ అసలువిషయాన్ని తెలంగాణ ప్రజలకు తెలియనీయకుండా దాచేసి కల్లబొల్లి మాటలతో రాష్ట్ర ప్రజలను నమ్మించి తెలంగాణ సాధించింది ఛేదించింది నేనే అంటూ కుయుక్తులు కుట్రలతో తెలంగాణా రాష్ట్ర ప్రజలను మోసగించాడు కేసీఆర్. ఏదేమైనాప్పటికీ ప్రజలు ఆలస్యంగానైనా అర్థం చేసుకోగలిగారు. దీంతో ప్రజల బాధలను తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సేవచేసేందుకై ఎల్లప్పుడూ ముందుంటుంది. అనుకున్నట్లుగానే ప్రజల కోరిక మేరకు ప్రజల ఆశీర్వాదాలతో సీఎం రేవంత్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించుకున్నారు. ఈరోజు ప్రగతి భవన్లో ప్రజా దర్బార్ నందు నిర్వహిస్తున్న తీరు దేశమంతా ప్రసంశిస్తుంది.

చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్ విచారణ వాయిదా

టీ మీడియా, డిసెంబర్ 8, అమరావతి :

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్ విచారణ జనవరి 19కి వాయిదా పడింది. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు రాకపోవడంతో బెయిల్ రద్దు పిటిషన్‌ను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. శుక్రవారం జస్టిస్ బేలా త్రివేది, జస్టిస్ సతీష్ చంద్రశర్మ ధర్మాసనం ఎదుట కేసు విచారణకు రాగా చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది హరీష్‌సాల్వే వాదించగా ప్రభుత్వం తరపున మరో న్యాయవాది వాదించారు. 17 ఏ వ్యవహారంపై తీర్పు ఇస్తే మాత్రం వాయిదా వేయాలని, వాయిదా వేయకుంటే విచారణ తేదీ చెప్పాలని హరీష్‌సాల్వే అభ్యర్థించారు. ఇందుకు గాను కౌంటర్ దాఖలుకు సిద్ధంగానే ఉన్నామని ఆయన వెల్లడించారు. స్కిల్ కేసు 17 ఏ తీర్పుతో ముడిపడి ఉందని హరీష్‌సాల్వే చేసిన వాదనతో ధర్మాసనం ఏకీభవించింది. ఈ విచారణను జనవరి మూడో వారంలో చేపడతామన్న ధర్మాసనం వెల్లడించగా తేదీ ఖరారు చేయాలని సాల్వే కోరారు. సాల్వే విజ్ఞప్తితో విచారణను జనవరి 19కి వాయిదా వేస్తున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. జనవరి 19లోగా కౌంటర్ వేయాలని చంద్రబాబు తరుపు న్యాయవాదికి, ఆ కౌంటర్‌కు రిజాయిండర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి



టీ మీడియా, డిసెంబర్ 08, రేవల్లి :

మండలంలోని తలుపునూరు గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు కుమారుని వివాహ వేడుకల్లో మెగా రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ లో జరిగిన ఈ వివాహ వేడుకలో మెగా రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో వీరితోపాటు సత్యశీల రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు పర్వతాలు ప్రతాపరెడ్డి సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కనీస పెన్షన్ పెంపుకై అమరణ దీక్ష

టీ మీడియా, డిసెంబర్ 8, వనపర్తి బ్యూరో :

ఆర్టీసీ ఇతర ప్రభుత్వరంగ సంస్థల విశ్రాంత ఉద్యోగులకు పిఎఫ్ నుండి వస్తున్న కనీస పెన్షన్ డిఎ తో 7500 రూపాయలకు పెంచాలని, పెన్షనర్ల బార్యాభర్తలకు ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలనే తదితర డిమాండ్ల సాధనకై ఈపీఎస్-95 పెన్షనర్ల జాతీయ సంఘర్షణ సమతి జాతీయ అధ్యక్షుడు అశోక్ రావత్ శుక్రవారం దేశ రాజధాని జంతర్ మంతర్ లో ఆమరణ నిరాహారధీక్ష చేపట్టారని ఆర్టీసి రిటైర్డు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ రాష్ట్ర నాయకుడు సత్యన్న తెలిపారు. కనీస పెన్షన్ పెంపుకై గత అనేక సంవత్సరాలుగా ఆందోళనలు నిర్వహిస్తున్నా, పెంపుదల పై కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి కూడా పరిష్కరించకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విధిలేని పరిస్థితుల్లో తమ జాతీయ అధ్యక్షుడు ఆమరణ ధీక్షకు దిగవలసివచ్చిందని, నేటి ఆయన ధీక్షకు మద్దత్తుగా వారితో పాటు వనపర్తి ఆర్టీసీ రిటైర్డు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోషియేషన్ నాయకులు గోపాల్ రెడ్డి, బాలయ్య, సత్యం, స్వామిగౌడ్ తదితరులు ఒక్కరోజు రిలే నిరాహర ధీక్ష చేపట్టినట్టు ఆయన తెలిపారు.

ఆయన ఉంటే నేను ప్రమాణ స్వీకారం చేయను

- బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్

టీ మీడియా, డిసెంబర్ 8, హైదరాబాద్ :

గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రొటెమ్ స్పీకర్‌గా అక్బరుద్దీన్ ను నియమిస్తే తాను ప్రమాణ స్వీకారం చేసే ప్రసక్తే లేదని రాజాసింగ్ అన్నారు. అసెంబ్లీకి పూర్తి స్థాయి స్పీకర్ వచ్చాకే తాను ప్రమాణ స్వీకారం చేస్తానని తేల్చిచెప్పారు. కాగా, 2018లోనూ రాజాసింగ్ ప్రొటెమ్ స్పీకర్ వద్ద ప్రమాణ స్వీకారం చేయలేదు. అప్పుడు కూడా ఎంఐఎం ఎమ్మెల్యే ముంతాజ్ ఖాన్ ప్రొటెమ్ స్పీకర్‌గా వ్యవహరించారు. దీంతో అసెంబ్లీకి పూర్తిస్థాయి స్పీకర్‌గా పోచారం శ్రీనివాస్ రెడ్డి వచ్చాకే ఎమ్మెల్యేగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఆయన ఛాంబర్‌లో రాజాసింగ్ ప్రమాణ స్వీకారం చేశారు.

స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి అగ్ని -1 ప్రయోగం విజయవంతం

టీ మీడియా, డిసెంబర్ 8, న్యూఢిల్లీ :

స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి అగ్ని -1 శిక్షణా ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు రక్షణశాఖ అధికారి ఒకరు శుక్రవారం వెల్లడించారు. ఒడిశా తీరంలోని ఎపిజె అబ్దుల్ కలాం ద్వీపం నుండి గురువారం ఈ ప్రయోగాన్ని నిర్వహించినట్లు తెలిపారు. " అగ్ని 1 చాలా ఖచ్చితత్వ క్షిపణి వ్యవస్థ అని నిరూపించబడింది. వ్యూహాత్మక బలగాల కమాండ్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన వినియోగదారు శిక్షణా ప్రయోగం, అన్ని కార్యాచరణ మరియు సాంకేతిక పారామితులను విజయవంతంగా ధవీకరించింది" అని అధికారి తెలిపారు. రాడార్, టెలిమెట్రీ మరియు ఎలక్ట్రో ఆప్టికల్ సిస్టమ్‌లతో సహా అనేక ట్రాకింగ్ సిస్టమ్‌ల ద్వారా పొందిన డేటాను విశ్లేషించి క్షిపణి పనితీరును నిర్ధారించామని అన్నారు. ఇదే ప్రాంతం నుండి చివరి సారిగా జూన్ 1న క్షిపణిని ప్రయోగించారు. గతేడాది అక్టోబర్‌లో ఒడిశా తీరం నుండి కొత్తతరం బాలిస్టిక్ క్షిపణుల అగ్ని ప్రైమ్ ను భారత్ విజయవంతంగా ప్రయోగించింది. అగ్ని సిరీస్ క్షిపణులు భారతదేశం యొక్క అణు ప్రయోగాలలో ప్రధానమైనవి.

నాన్న గారు త్వరలోనే కోలుకుంటారు : కవిత

టీ మీడియా, డిసెంబర్ 8, హైదరాబాద్ :

' నాన్నగారు త్వరలోనే కోలుకుంటారు ' అని ఎమ్మెల్సీ కవిత ట్విట్టర్ వేదికగా చెప్పారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఫామ్ హౌస్ లోని బాత్‌రూంలో కాలుజారిపడటంతో ఆయన తుంటి ఎముకకు ఫ్రాక్చర్ అయింది. ప్రస్తుతం ఆయన సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కెసిఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ %శా% కెసిఆర్ గారికి స్వల్ప గాయం అయిందని, ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో వైద్య నిపుణుల పర్యవేక్షణలో ఉన్నారని తెలిపారు. " అందరి ప్రార్థనలు, ఆకాంక్షలతో నాన్న త్వరలోనే కోలుకుంటారు " అని చెప్పారు. " మీ అభిమానానికి ధన్యవాదాలు " అని ట్వీట్ చేశారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఫర్నీచర్ కూడా వదలని మంత్రి

- నిరంజన్ రెడ్డి పై 420 కేసు నమోదు చేయాలి

టీ మీడియా, డిసెంబర్ 8, వనపర్తి బ్యూరో :

వనపర్తి నియోజకవర్గంలో ఘోర పరాజయం పాలైన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఓటమి కారణంగా వారు ఏం చేస్తున్నారో వాళ్లకే అర్థం కావడం లేదని వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మౌలిక వసతులను కల్పించేందుకు ఏర్పాటు చేసిన వివిధ రకాల ఫర్నిచర్ను బీఆర్ఎస్ నాయకులు ధ్వంసం తీసుకెళ్లిన విషయం తెలిసిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం క్యాంప్ కార్యాలయం సందర్శించి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు ఆరోపించినట్లుగానే ప్రభుత్వ భూములను, పెబ్బేరు సంత పొలాలను తన అనుచరులకు మంత్రి నిరంజన్ రెడ్డి కట్టబెట్టేందుకు చేసిన విఫలయత్నాలలో భాగంగానే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫర్నిచర్ను కూడా మాజీ మంత్రి నిరంజన్రెడ్డి వదలడం లేదంటూ ఆరోపించారు. స్వంత నిధులతో ఏర్పాటు చేసిన రేకుల షెడ్డును ఇతర ఫర్నిచర్ను తీసుకెళ్తున్నామని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నప్పటికీ అదే స్థాయిలో వనపర్తి నియోజకవర్గ యువత, విద్యావంతులు కూడా బాహాటంగా బీఆర్ఎస్ నాయకుల పని తీరును విమర్శిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేటు నిధులు ఎలా ఖర్చు చేస్తారంటూ సిటైర్లు వేస్తున్నారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉన్న రేకుల షెడ్డును ఇతర వస్తువులను తలుపులు, కిటికీ లను ప్రైవేటు వాహనాలలో తరలించడంపై సర్వత్రా విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నాయకులు ఓటమి తో ఇలాంటి చర్యలకు దిగుతున్నారని వనపర్తి మేధావులు చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ నాయకులు, ఆర్ అండ్ బి అధికారులతో ఇది వరకే సంప్రదింపులు జరిపిన చర్చలో వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వసతుల కల్పనకు ఎన్ని నిధులు ఖర్చు చేశారు? ఆ నిధులు ఏ ఏ పనుల కోసం ఖర్చు చేశారు? అనే విషయాలపై అందుకు సంబంధించిన ఎం.బి (మెజర్మెంట్ బుక్) లను తెప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎవరికి సమాచారం ఇచ్చే మంత్రి ఫర్నిచర్ తీసుకెళ్లాడు తెలుపాలన్నారు . పోలీసులు ఇంకా బీఆర్ఎస్ ప్రభుత్వ అధికారంలో ఉంది అనే భ్రమలో ఉన్నారు. పోలీస్ అధికారులు మాజీ మంత్రిపై తక్షణమే కేసు నమోదు చేయాలన్నారు. మంత్రి ఫర్నిచర్ నాదని ఏవిధంగా తీసుకెళ్లాడు అదేవిధంగా ప్రజల ధనాన్ని లూటి చేసిన మాజీ మంత్రి ఆస్తులు కూడా వసూలు చేసే బాధ్యత స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి పై ఉంది అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచాల యుగంధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీరల చందర్, కౌన్సిలర్ సత్యం సాగర్, కౌన్సిలర్ బ్రహ్మచారి, టిఎంఆర్ యువసేన నాయకులు శివకుమార్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేస్తే ఖబర్దార్ తస్మాత్ జాగ్రత్త

- వాకిటి శ్రీధర్ మున్సిపల్ వైస్ చైర్మన్
- నందిమల్ల అశోక్ మీడియా కన్వీనర్

టీ మీడియా, డిసెంబర్ 8, వనపర్తి బ్యూరో :

ఎం.ఎల్. ఎ క్యాంప్ కార్యాలయంలో హల్చల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉంది. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజం అధికారం శాశ్వతం అని బావించి అవాకులు,చెవాకులు మాట్లాడితే తస్మాత్ జాగ్రత్త అని బి.అర్.ఎస్ నాయకులు హెచ్చరించారు.నిరంజన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంను ఒక దేవాలయంగా బావించి అక్కడికి వచ్చిన ప్రజలకు ఇబ్బంది కలగకుడా దని వారి తల్లిగారు తారకమ్మ పేరిట షెడ్ ఏర్పాటు చేశారు. ఓడిన తర్వాత ఆ షెడ్డు తొలగిస్తే తన తల్లికి అవమానం జరగుతుంది అని తొలగించడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేవలం కన్స్ట్రక్షన్ బిల్డింగ్ మాత్రమే కట్టిస్తారు అందులో ఫర్నీచర్ ఎవ్వరికీ అనుకూలంగా వారు పెట్టుకుంటారు.ఈ విషయము కూడా తెలియకుండా మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము.నిబంధనలు పాటించిన నిరంజన్ రెడ్డి మీద కేసు పెట్టమంటారా. నిరాధార ఆరోపణలు చేసిన మీ మీద కేసులు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాము.చేతనైతే ప్రభుత్వం మీది విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి కానీ ఏదో ప్రచారం కోసం మాట్లాడితే సహించే ప్రసక్తే లేదని హెచ్చరిస్తున్నారు. రాజకీయాలలో స్థానికేతరులు చేరి వనపర్తి రాజకీయాన్ని కలుషితం చేయడాన్ని ప్రజలు నమ్మరని అన్నారు.ఈ సమావేశంలో కౌన్సిలర్స్ కంచె.రవి,పుట్టపాకుల.మహేష్,నాయకులు పరంజ్యోతి, సూర్యవంశం .గిరి,యుగేందర్ రెడ్డి, అణపటి. రాము, రామ్, వాజ్రాల సాయిబాబా, గంధం.ప్రశాంత్, తోట. సాయి పాల్గొన్నారు.

మహానందిలో లక్ష కుంకుమార్చన, లక్ష బిల్వార్చన పూజలు

- ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి
- వేద పండితులు రవిశంకర అవధాని

టీ మీడియా, డిసెంబర్ 8, మహానంది:

మహానంది పుణ్య క్షేత్రంలో ఈ నెల 11,12 తేదీలలో కార్తీకమాస ముగింపు ఉత్సవాల సందర్భంగా ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి ల ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన, లక్ష బిల్వార్చన పూజలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ వేద పండితులు రవిశంకర అవధాని శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా వేద పండితులు రవిశంకర అవధాని మాట్లాడుతూ.. సోమవారం కార్తీక మాస శివరాత్రి సందర్భంగా శ్రీ మహానందీశ్వర స్వామి వారికి ఉదయం మహన్యాస పూర్వక మహారుద్రాభిషేకం, సాయంత్రం ప్రదోష కాలంలో లక్ష బిల్వార్చనలు, మంగళవారం కార్తీక మాస అమావాస్య సందర్భంగా శ్రీ కామేశ్వరి అమ్మవారికి లక్ష కుంకుమార్చన, చండీహెూమము, దీక్షాహెూమాలు జరుగునని తెలిపారు.ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం లోక కళ్యాణం కోసం శ్రీ కామేశ్వరి దేవి సమేత మహానందీశ్వరుల శాంతి కళ్యాణోత్సవములు సంధ్యాల వాస్తవ్యులు రామకష్ణ విద్యాసంస్థల అధినేతలైన డా.గడ్డం రామకష్ణారెడ్డి, విజయకుమారిల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని,ఈ పూజా కార్యక్రమాల లో భక్తులు పెద్ద సంఖ్యలో కార్తీక మాస ముగింపు ఉత్సవాల్లో పాల్గొని, శివకటాక్షమును పొందగలరు అని అన్నారు.

నూతన గహప్రవేశ వేడుకకు హాజరైన వనపర్తి ఎమ్మెల్యే

- తూడి మేఘారెడ్డి

టీ మీడియా, డిసెంబర్ 8, వనపర్తి బ్యూరో :

పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన బాలు (బాలరాజు) నూతన గహప్రవేశ వేడుకకు శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ స్వామి పూజలో పాల్గొనీ తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం గ్రామస్తులతో కూర్చుని కాసేపు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్, అమ్మపల్లి సర్పంచ్ రమేష్ యాదవ్, వెల్టూర్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, చీకరు చెట్టు తండా సర్పంచ్ రాధాకష్ణ, ముందరి తండా సర్పంచ్ జయంతి, పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య గౌడ్, నాయకులు పుట్ట మోని నారాయణ, సుదర్శన్, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఘర్షణ

- ఒకరి హత్య
- నిద్రలేవలేదని ఇద్దరి మధ్య వాగ్వాదం
- క్షణికావేశంలో నిండుప్రాణం బలి

టీ మీడియా, డిసెంబర్ 8, జవహర్నగర్ :

దమ్మాయిగూడ లో దారుణం చోటుచేసుకుంది. మద్యం మత్తులో ఘర్షణ పడి ఒకరు హత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... దమ్మాయిగూడా ప్రాంతంలో ఉత్తరప్రదేశ్కు చెందిన ముగ్గురు వ్యక్తులు రవి, బాబు, జితేందర్ స్థానికంగా పాల్సెలింగ్ కూలీ పనులు చేసుకుంటూ ఒకే గదిలో నివసిస్తున్నారు. గురువారం పనులు ముగించుకొని ముగ్గురు స్నేహితులు ఇంటికి వచ్చారు. అప్పటికే ఫుల్గా మద్యం సేవించి రాత్రి పడుకున్నారు. శుక్రవారం ఉదయం పనికి వెళ్లామని బాబు మరో స్నేహితుడైన రవిని నిద్రలేపుతుండగా అతడు నిరాకరించాడు. జితేందర్ (88) వీరిద్దరికి సూపర్వైజర్, పని నిమిత్తం బటయకు వెళ్ళాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య ఘర్షణ తీవ్రస్థాయిలో చోటుచేసుకోగా సహనం కోల్పోయిన బాబు... రవిని కూరగాయాలు కోసే కత్తితో కడుపులో పొడిచాడు. తీవ్రరక్తస్రావమై రవి అక్కడిక్కడే మరణించాడు. మృతుడు రవి(15), బాబు(15) ఇద్దరు మైనర్లు స్థానికులు విషయాన్ని పోలీసులకు తెలుపగా వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానాకు తరలించారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీస్లు

'బాధితుల్లో ప్రతీ ఇంటికి రూ.2,500 ఇచ్చాం.. నష్టం జరగనివ్వం'

- సిఎం జగన్

టీ మీడియా, డిసెంబర్ 8, తిరుపతి :

" తుపాను బాధితులకు ప్రతీ ఇంటికి రూ.2,500 ఇచ్చామని, ఏ ఒక్కరికీ నష్టం జరగనివ్వబోం " అని సిఎం జగన్ స్పష్టం చేశారు. శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్.జగన్ తిరుపతిలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడి రైతులతో నేరుగా మాట్లాడారు. వాకాడు మండలంలోని స్వర్ణముఖి నదికట్ట తెగి నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించారు. తుపాను కారణంగా నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని ముఖ్యమంత్రి జగన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ %శా% ఈ నాలుగైదు రోజుల్లో భారీ వర్షం కురిసిందన్నారు. వరుసగా వర్షాలు పడటంతో రైతులు నష్టపోయారని చెప్పారు. సాయం కోసం 92 రిలీఫ్ కేంద్రాలను పెట్టామని ప్రకటించారు. 60 వేల మంది బాధితులకు 25 కేజీల రేషన్ బియ్యంతో పాటు నిత్యావసరాలను పంపిణీ చేశామని తెలిపారు. ప్రతీ ఇంటికి రూ.2,500 ఇచ్చామని, ఏ ఒక్కరికీ నష్టం జరగనివ్వబోమని సిఎం జగన్ స్పష్టం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా వాలంటీర్ వ్యవస్థ ఎపిలో ఉందన్నారు. ప్రతీ ఇంటికి వాలంటీర్ వచ్చి రూ.2,500 ఇస్తారని చెప్పారు. పంట నష్టంపై కూడా ఏ ఒక్కరూ బాధపడనవసరం లేదన్నారు. స్వర్ణముఖిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడతామన్నారు. వారంలో అందరికీ సాయం చేస్తానన్నారు. నష్టపోయిన ప్రతీ రైతును ఆందుకుంటామని, ఏ ఒక్కరికీ నష్టం జరగనివ్వబోమని హామీ ఇచ్చారు. నష్టపోయిన రైతులకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు అందిస్తామన్నారు. రోడ్లను పునరుద్ధరించే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తుపాను బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని సిఎం జగన్ భరోసానిచ్చారు.

మహువా మొయిత్రాపై బహిష్కరణ వేటు

- ప్రతిపక్షాల వాకౌట్

టీ మీడియా, డిసెంబర్ 8, న్యూఢిల్లీ :

ప్రతిపక్షాల ఆందోళన చేపడుతున్నప్పటికీ.. మూజువాణి ఓటు ద్వారా లోక్‌సభ శుక్రవారం టిఎంసి నేత మహువా మొయిత్రాను బహిష్కరించింది. ఎథిక్స్ కమిటీ నివేదిక సిఫారసుతో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మొయిత్రాను బహిష్కరించే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మహువా మొయిత్రా తన పార్లమెంట్ లాగిన్ పాస్‌వర్డ్‌ను ఇతరులకు ఇవ్వడంతో పాటు వ్యాపారవేత్త నుండి బహుమతులను తీసుకోవడంతో ఆమెను దోషిగా నిర్ధారిస్తున్నట్లు ఎథిక్స్ కమిటీ తన నివేదికలో పేర్కొంది. మహువా మొయిత్రాను మాట్లాడేందుకు అనుమతించాలని టిఎంసి గట్టిగా వాదించినప్పటికీ.. జోషి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో స్పీకర్ ఓం. బిర్లా మహువాను మాట్లాడేందుకు అనుమతించకుండా ఓటింగ్‌కు అనుమతించారు. ఓటింగ్ నిర్వహిస్తుండగా ప్రతిపక్ష సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు. శుక్రవారం ఉదయం ప్రశ్నోత్తరాల సమయం అనంతరం సభ మధ్యాహ్నానికి వాయిదా పడింది. మధ్యాహ్నం సభ ప్రారంభం కాగానే ఎథిక్స్ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్ సోంకార్ నివేదికను పార్లమెంటుకు సమర్పించారు. నివేదిక కాపీని సమర్పించాలని డిమాండ్ చేస్తూ టిఎంసి, కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేపట్టారు. ఎథిక్స్ కమిటీ నివేదికను పరిశీలించేందుకు కనీసం 48 గంటల సమయం ఇవ్వాల్సిందిగా లోక్‌సభ స్పీకర్ ఓం. బిర్లాను తమ పార్టీ లేఖలో కోరినట్లు టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ తెలిపారు.

మంత్రి జూపల్లి నీ కలిసిన మండల నాయకులు

టీ మీడియా, డిసెంబర్ 8, చిన్నంబావి :

చిన్నంబావి మండలానికి చెందిన వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కష్ణారావు,ని హైదరాబాద్ లోని వారి నివాసం లో కలిసి రాష్ట్ర మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేటి రామచంద్రారెడ్డి,ఉమ్మడి మండల మాజీ జెడ్పీటీసీ ఇటిక్యాల కష్ణప్రసాద్ యాదవ్,కొప్పునూర్ మాజీ సర్పంచ్ బిచుపల్లి యాదవ్,చిన్నంబావి సర్పంచ్ పసుపుల రంజిత్ కుమార్,సింగిల్ విండో వైఎస్ చైర్మన్ విద్యాసాగర్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు పెబ్బేటి తెజారెడ్డి, వడ్డెమాన్ బిచ్చన్న, మధు, తదితరులు, పాల్గొన్నారు.

మంత్రివర్గంలో బీసీ నేత పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు

- తెలిపిన రాష్ట్ర బీసీ నేతలు

టీ మీడియా, డిసెంబర్ 8, జన్నారం:

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనూతనంగా ఏర్పడ్డ తెలంగాణ మంత్రివర్గ ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్ర బీ సీ సంక్షేమ శాఖ మంత్రివగా ప్రమాణ స్వీకారం చేసిన పొన్నం ప్రభాకర్ కు బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నర్సయ్య శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం జన్నారం మండల కేంద్రంలో ఏర్పా